# బతుకమ్మ, దసరా ఉత్సవాలు విజయవంతం చేద్దాం



మాట్లాడుతున్న ఉర్సు రంగలీల మైదానం దసరా ఉత్సవ కమిటీ అధ్యక్షుడు సంజయ్‌బాబు

కరీమాబాద్, అక్టోబర్ 3 : ఉర్సు రంగలీల మైదానంలో నిర్వహిస్తున్న తెలంగాణ రాష్ట్ర పండుగ సద్దుల బతుకమ్మ, దసరా ఉత్సవాలను కలిసికట్టుగా విజయవంతం చేద్దామని దసరా ఉత్సవ కమిటీ అధ్యక్షుడు నాగపురి సంజయ్‌బాబు సూచించారు. మంగళవారం కరీమాబాద్‌లోని నేతాజీ ఆదర్శ సంఘంలో ఉర్సు రంగలీల మైదానం దసరా ఉత్సవ సమితి సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా నాగపురి సంజయ్‌బాబు మాట్లాడుతూ ప్రతి ఏటా ఘనంగా నిర్వహించే ఉత్సవాలను ఈ సారి సైతం నిర్వహిస్తామన్నారు. ఉత్సవ స్థలం కబ్జాదారుల నుంచి కాపాడిన వరంగల్ పోలీస్ కమిషనర్‌కు కృతజ్ఞతలు తెలిపారు. ప్రజాప్రతినిధులను, ప్రభుత్వ అధికారులను కలవాలని తీర్మానం చేశారు. ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి మేడిది మధుసూదన్, కోశాధికారి మండ వెంకన్నగౌడ్, ఉత్సవ కన్వీనర్ వడ్నాల నరేందర్, ట్రస్టు అధ్యక్షుడు వంగరి కోటేశ్వర్, సహాయ కోశాధికారి వెలిదె శివమూర్తి, ఉపాధ్యక్షులు గోనె రాంప్రసాద్, నాగపురి రంజిత్, వొగిలిశెట్టి అనిల్ కుమార్, పొగాకు సందీప్, దామెరకొండ వెంకటేశ్వర్లు కార్యనిర్వాహక కార్యదర్శులు వాసు, సంజీవ్, శ్రీనివాస్, అజయ్, అశోక్, రాజు, మహేశ్, శ్రీను, గోవర్ధన్, వేణుగోపాల్, కార్యదర్శులు శ్రీను, అంబేద్కర్, సంతోష్, మధు ఆర్గనైజర్లు పొగాకు చిరంజీవి, నాగపురి కాళి, బిట్ల క్రాంతి, మండ రాజు, నాగపూరి నాగరాజు, అక్తర్, పరదేశి రాజేశ్, రాజేందర్, వంశీ, రాజశేఖర్, మనోహర్, చరణ్ పాల్గొన్నారు.

# 17 నుంచి ఎంజీఎంలో సదరం క్యాంపులు

ఖిలావరంగల్, అక్టోబర్ 3: వరంగల్ జిల్లాలోని దివ్యాంగుల కోసం ఈ నెల (అక్టోబర్)కు సంబంధించిన సదరం క్యాంపుల షెడ్యూల్‌ను జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి సంపత్‌రావు విడుదల చేశారు. ఈ నెల 17, 18, 19వ తేదీల్లో శారీరక (ఆర్థో) విభాగానికి, చెవికి సంబంధి ంచిన 27వ తేదీ, మానసిక దివ్యాంగులకు 31వ తేదీన ఎంజీఎం దవాఖానలోసదరం క్యాంపులు నిర్వహిస్తు న్నట్లు తెలిపారు. అలాగే కంటి పరీక్షకు సంబంధించి 30, 31వ తేదీల్లో ప్రాంతీయ నేత్రవైద్యశాలలో సదరం క్యాంపులు నిర్వహిస్తారని తెలిపారు. అర్హులైన దివ్యాం గులు నేటి (బుధవారం) నుంచి సమీపంలోని మీసేవ కేంద్రంలో ఫీజు చెల్లించి స్లాట్ బుక్ చేసుకోవాలని తెలి పారు. స్లాట్ బుక్ చేసుకున్న దివ్యాంగులు తమకు కేటాయించిన తేదీ ప్రకారం డాక్టర్ రిపోర్ట్, ఎక్స్‌రే రిపోర్ట్, ఆధార్ కార్డు, పాస్ పోర్టు ఫొటోలతో సదరం క్యాంపునకు రావాలని తెలిపారు. మోకాళ్ల నొప్పులు, వృద్ధాప్యంలో ఉన్నవారితోపాటు కాళ్లు చేతులు విరిగిన తర్వాత రాడ్స్ వేయించుకున్న వారు అనర్హులని తెలిపారు. అలాగే గుండె, కిడ్నీ, లివర్, క్యాన్సర్, బోధకాలు, రొమ్ము క్యాన్సర్, బ్లడ్ క్యాన్సర్ ఇతర దీర్ఘకాలిక ఆరోగ్య సమస్యలతో ఉన్న వారు కూడా సదరం క్యాంపునకు అర్హులని తెలిపారు. అర్హతక కలిగిన వారు మాత్రమే దరఖాస్తు చేసుకోవాలన్నారు. దివ్యాంగులు ఎవరు కూడా దళారులను ఆశ్రయించి మోసపోవద్దని సూచించారు.



ధ్రువపత్రాలను పరిశీలిస్తున్న ఎస్సై తోట మహేందర్

## వాహనదారులు పెండింగ్ చలాన్లు చెల్లించాలి

చెన్నారావుపేట, అక్టోబర్ 3 : వాహనదారులు పెండింగ్ చలాన్లు చెల్లించాలని లేకుంటే చర్యలు తప్పవని చెన్నారావుపేట ఎస్సై తోట మహేందర్ హెచ్చరించారు. మంగళవారం చెన్నారావుపేట మండలం ఖాదర్‌పేట క్రాస్ వద్ద వాహనాలు తనిఖీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వాహనాదారులు ప్రయాణాలు చేసే క్రమంలో తమ వెంట వాహన ధ్రువ పత్రాలను తీసుకెళ్లాలాలని తెలిపారు. సిబ్బంది సూర్యనారాయణ , కానిస్టేబుల్ పాల్గొన్నారు.

## న్యూరో సర్జరీ విభాగాధిపతిగా డాక్టర్ నర్సింగరావు



డాక్టర్ పీ నర్సింగరావు

వరంగల్ చౌరస్తా, అక్టోబర్ 3 : వరంగల్ ఎంజీఎం న్యూ రోసర్జరీ విభాగాధిపతిగా పీ నర్సింగరావును నియమిస్తూ ఉన్నతాధికారులు ఆదేశాలు జారీ చేశారు. సూపర్ స్పెషాలిటీ హాస్పటల్‌లో న్యూరో సర్జరీ విభాగంలో వైద్యసేవలు అందిస్తున్న ఆయన కొంతకాలం క్రితమే అసిస్టెంట్ ప్రొఫెసర్ నుంచి అసోసియేట్ ప్రొఫెసర్‌గా ఉదోగోన్నతి పొందడంతో మంగ ళవారం ఆయనకు ఈ బాధ్యతలు అప్పగించినట్లు తెలిపారు. విభాగాధిపతి బాధ్యతలు అప్పగించిన ఉన్నతాధికారుల నమ్మకాన్ని నిలుపుకునేలా సేవలు అందిస్తానని తెలిపారు. ఈ సందర్భంగా ఆయనకు పలువురు విభాగాధిపతులు, వైద్యులు, నగర ప్రముఖులు అభినందనలు తెలిపారు.

# పెంట్రోల్ బంక్‌లో భద్రతా ప్రమాణాలు పాటించాలి

**జిల్లా పౌరసరఫరాల అధికారి చందన్‌కుమార్**

ఖిలావరంగల్, అక్టోబర్ 3 : పెంట్రోల్ బంక్‌లో భద్రతా ప్రమాణాలు పాటించాలని జిల్లా పౌరసరఫరాల అధికారి చందన్‌కుమార్ అన్నారు. మంగళవారం తన కార్యాలయంలో హెచ్‌పీసీ, బీపీసీ, ఐవోసీ సేల్స్ మేనజర్లతో పెట్రోల్, డీజిల్ అమ్మకాలపై సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పెంట్రోల్ బంకుల్లో సంబంధిత లైసెన్స్, స్టాక్, ధరలు, పొగ తాగరాదు, ఎంట్రీ, ఎగ్జిట్ బోర్డులు విధిగా ఉండాలన్నారు. అలాగే వినియోగదారులకు ఉచిత మంచినీరు, మల, మూత్రశాలలు, ఏయిర్, ఫస్ట్‌ఏయిడ్ కిట్, ఇతర సైకర్యాలు ప్రతీ పెంట్రోల్ బంకులో ఉండాలన్నారు. ప్రైవేటు వ్యక్తులు నిర్వహించే డీజిల్, పెట్రోల్ అవుట్ లెట్లపై తనిఖీలు నిర్వహించాలన్నారు. ఈ కార్యక్రమంలో నగరంలోని పలు బంక్‌లకు చెందిన మేనేజర్లు పాల్గొన్నారు.






## చెప్పుకోండి

1. భూమికి అత్యంత సమీపంలో ఉన్న గ్రహం ఏది?
2. 1857లో సిపాయిల తిరుగుబాటు ఎక్కడ ప్రారంభమైంది?
3. అక్షాంశాలు, రేఖాంశాల్లో ఏవి కాలాన్ని సూచిస్తాయి?

## దొంగ దొరికిండు

కథ

**ఒక** ఊళ్లో ఇద్దరు వ్యాపారులు ఉండేవాళ్లు. వారిలో రహీం నూనెలు అమ్మేవాడు. సలీం కిరాణా సరుకులు, కూరగాయలు అమ్మేవాడు. వీళ్లు మొదట్లో మంచి స్నేహితులు. పక్కపక్కనే పోటీపడి వ్యాపారం చేస్తుండటంతో.. ఇప్పుడు ఇద్దరికీ క్షణం పడటంలేదు. ఒకరు మరొకరిపై గుర్రుగా ఉంటున్నారు. ఒకసారి పెద్ద గొడవ అయింది. ఎవరికి వాళ్లే ఊళ్లో పెద్దమనిషి దగ్గర ఫిర్యాదు చేశారు. ''నేను నూనె అమ్ముకుంటుంటే.. ఈ సలీం వచ్చి నన్ను మాటల్లో పెట్టిండు. నేను ఇంట్లోకి పోయి వచ్చే సరికి.. నా గల్లపెట్టెలో పైసల మూటను మాయం చేసిండు. పైసాపైసా కూడపెట్టుకున్న సొమ్ము అది. దయచేసి నాకు న్యాయం చేయండి!'' అని రహీం పెద్దమనిషితో మొరపెట్టుకున్నాడు. అంతా విన్న తర్వాత పెద్దమనిషి.. ''ఇదంతా నిజమేనా!?'' అని సలీంను అడిగాడు. ''లేదు లేదు! ఆ పైసల ముల్లె నిజంగా నాదే!'' అన్నాడు సలీం. ఇద్దరి వాదనా విన్నాక పెద్దమనిషి ఒక పరీక్ష పెట్టాడు. ఓ పళ్లెంలో నీళ్లు తెప్పించి, మూట విప్పి పైసలన్నీ అందులో పోశాడు. కొద్ది సేపటి తర్వాత ఆ పెద్దమనిషి సలీంను దొంగగా నిర్ధారించాడు. ''అసలు దొంగ నువ్వే! నీకు రెండు వందల రూపాయల జరిమానా విధిస్తున్నా!'' అని చెప్పి, పైసల మూటను రహీంకు అప్పగించాడు. అప్పుడు లబోదిబో మంటూ.. ''తప్పయింది. క్షమించండి!'' అని వేడుకున్నాడు సలీం. అయితే, సలీమే దొంగ అని పెద్దమనిషి ఎలా కనిపెట్టాడో అక్కడ ఉన్నవాళ్లకు అర్థం కాలేదు. అది గమనించిన పెద్దమనిషి.. ''ఈ పైసలను నూనె దుకాణం నడిపే రహీమే పైసాపైసా కూడబెట్టాడు. అందుకే, వీటిని పళ్లెంలోని నీళ్లలో పోయగానే.. పైసలకంటిన నూనె నీళ్ల మీద తేలింది!'' అని అసలు విషయం వివరించాడు.

• కోమటిరెడ్డి బుచ్చిరెడ్డి



## పదసృష్టి



**కింద** ఇచ్చిన పదంలోని అక్షరాల సాయంతో ఎన్ని కొత్త పదాలను సృష్టించగలరో చూడండి.

Problem

Ex : Role

## టంగ్ ట్విస్టర్స్



Brisk brave brigadiers brandished broad bright blades, blunderbusses, and bludgeons balancing them badly.

జవాబులు
చెప్పుకోండి : 1. శుక్రుడు, 2. మీరట్, 3. రేఖాంశాలు
ఆ పదమేంటి? : STAR

## మంచి మాట

**ఇచ్చింది** మరిచిపోవడం, పుచ్చుకున్నది జ్ఞాపకం ఉంచుకోవడమే.. నిజమైన స్నేహం.

• మహాత్మా గాంధీ

## లిటిల్ హ్యాండ్స్



డి. నితిన్, కాట్రియాల



పిల్లలూ! మీరు గీసిన బొమ్మలు, రాసిన కథలు, జోక్స్ మాకు పంపండి. బాగుంటే ప్రచురిస్తాం.
మా చిరునామా: zindagi@ntnews.com

## ఆ పదమేంటి?



| | | | |
|---|---|---|---|
| | | | |

R T S A

ఇచ్చిన ఆధారాలను బట్టి సరైన పదాన్ని కనుక్కోండి.

## జతచేయండి

కింది బొమ్మలను వాటి సరైన నీడలతో జతచేయండి.

